తెలుగు అనువాదం కేవలం అభ్యర్థుల సౌలభ్యం కోసం, అవగాహన కోసం మాత్రమే. ఇంగ్లీషు ప్రతిలోని సమాచారమే అధికారిక సమాచారం కాబట్టి ఇంగ్లీషు ప్రతిని కూడా చదవాలి.

చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 246/R & T/Rect.2/2016

తేదీ : 08.02.2017

**పత్రికా ప్రకటన**

యస్.సి.టి.పి.సి (కమ్యునికేషన్స్) (పురుషులు & స్త్రీలు) 494 పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్ Rc. No. 246/R & T/Rect.2/2016 తేదీ 27.08.2016న జారీ చేయడం జరిగింది.

ఫైనల్ రాతపరిక్ష 29.01.2017వ తేదీన జరిగింది. ఈ రాత పరీక్ష మూడు కేంద్రాలలో అంటే, విశాఖపట్నం, విజయవాడ, కర్నూలు పట్టణాలలో జరిగింది.

2. 42,925 హాల్‌టిక్కట్లు జారీచేయడం జరిగింది. 39,666 మంది అభ్యర్థులు ఫైనల్ రాతపరీక్షకు హాజరయ్యారు.

3. 17,524 అభ్యర్థులు పోలీస్ కానిస్టేబుల్ కమ్యునికేషన్స్ పోస్టుకు క్వాలిఫై అయ్యారు.

**స్త్రీపురుష వివరాలు :**

పురుష అభ్యర్థులు : 16,758

స్త్రీ అభ్యర్థులు : 766

**కులవివరాలు:**

859 ఓ.సి.అభ్యర్థులు : 11,100 బి.సి.అభ్యర్థులు

4406 యస్.సి. అభ్యర్థులు : 1159 యస్.టీ. అభ్యర్థులు

4. పై పోస్టులకు నిర్వహించిన ఫైనల్ రాతపరీక్ష ఫలితాలు వెబ్‌సైటు recruitment.appolice.gov.in లేదా www.appolice.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. పై పోస్టులకు మెరిట్‌లిస్టు 10రోజుల్లో అప్‌లోడ్ చేయడం జరుగుతుంది.

5. ఫైనల్ రాతపరీక్ష ఓ.ఎం.ఆర్.షీట్లను అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. వెబ్‌సైటు recruitment.appolice.gov.in లో 10.2.2017వ తేదీ నుంచి అందుబాటులో ఉంటాయి. ఓ.ఎం.ఆర్.సీటు వెరిఫై చేయించుకోవాలని భావించే అభ్యర్థి ఆన్‌లైన్‌లో వెయ్యి రూపాయలు (1000/-) ఆన్‌లైన్ సెంటరులో (మీసేవాలో కాదు) చెల్లించి వెబ్‌సైటులో వెరిఫికేషను కోసం దాఖలు చేయవచ్చును. ఈ సదుపాయం 11.2.2017వ తేదీ నుంచి 13.2.2017వ తేదీ సాయంత్రం 5 గం. వరకు అందుబాటులో ఉంటుంది. వెరిఫికేషను ఫలితాలను ఎస్సెమ్మెస్ ద్వారా లేదా ఈ మెయిల్ ద్వారా అభ్యర్థులకు తెలియజేయడం జరుగుతుంది. మార్కులు మెరుగుపడితే అభ్యర్థి చెల్లించిన ఫీజును రిక్రూట్‌మెంటు బోర్డు వాపసు చెల్లిస్తుంది.

6. వెరిఫికేషను కోసం ధరఖాస్తు చేసే పద్ధతి క్రింద వివరించబడింది.

7. ఓ.ఎం.ఆర్. ఆన్సర్ షీటు వెరిఫికేషను కోసం ధరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థి రు.1000/- (వెయ్యి రూపాయలు) ఫీజు చెల్లించాలి. ఫీజు ఏ.పి.ఆన్‌లైన్ సెంటరులో ( మీ సేవాలో కాదు) చెల్లించాలి. దరఖాస్తును వెబ్‌సైటు recruitment.appolice.gov.in లో దాఖలు చేయాలి. తేదీ 11.02.2017 నుంచి 13.02.2017వ తేదీ సాయంత్రం 5గం. వరకు ధరఖాస్తు చేసే అవకాశం ఉంటుంది. ఈ క్రింది ఫార్మాటులోనే ధరఖాస్తు చేయాలి.

| క్ర.సం | అభ్యర్థి పేరు | తండ్రిపేరు | ఫైనల్ రాతపరీక్షలో టెక్నీకల్ పేపరు | రిమార్కులు వెరిఫికేషనుకు కారణం |
|---|---|---|---|---|
| | | | | |

8. ఫీజుతో పాటు తగినవిధంగా ధరఖాస్తును ఏ పేపరు వెరిఫికేషను కోసం పంపారో ఆ పేపరు మాత్రమే పరిశీలించడం జరుగుతుంది. ఈ విషయంలో కమిటీ నిర్ణయమే తుది నిర్ణయం. ఎలాంటి తదుపరి ఉత్తరప్రత్యుత్తరాలు లేద ఆకాశరామన్న లేఖలు, అసంపూర్ణమైన ధరఖాస్తులను చివరి తేదీ తర్వాత స్వీకరించడం జరగదు.

9. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఫైనల్ ఫలితాలు, మెరిట్ లిస్టు వెబ్‌సైటులో పదిహేను రోజుల్లోగా ఉంచడం జరుగుతుంది.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్